శివపూజకు వేళాయె

- కీసరగుట్టలో ఏర్పాట్లు పూర్తి
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో
- భారీగా పోలీసు బందోబస్తు
- స్వామివారికి రుద్రస్వాహాకార హోమం

కీసరగుట్టలో శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కీసర ఆర్డీవో వెంకటఉపేందర్‌రెడ్డి

యాగశాలలో హోమం చేస్తున్న టీటీడీ వేద విద్యార్థులు

కీసర, ఫిబ్రవరి 25: మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గర్భాలయంలో స్వామివారికి రుద్రస్వాహాకార హోమాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బుధవారం శివరాత్రి సందర్భంగా పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆర్డీవో వెంకట్ ఉపేందర్‌రెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ధర్మదర్శనం, వీపీఐ, వీవీఐపీ, శ్రీఘ్రదర్శనానికి సంబంధించిన లైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందికి సూచనలు చేశారు.

కీసరగుట్ట ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన యాగశాలలో టీటీడీ వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు వేదపఠనం గావించారు. ఉదయం నుంచి ఈ యాగశాలో వేదపఠనం చేస్తారు.

నేడు కీసరగుట్టలో

మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా ఈనెల 26 వ తేదీ కీసరగుట్టలో ఉదయం 4గంటల నుంచి స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఉదయం 9గంటలకు రుద్రస్వాహాకార హోమం, సాయం త్రం 6గంటలకు కల్యాణమండపంలో సామూహిక అభిషేకాలు,రాత్రి 8గంటలకు నందివాహన సేవ, రాత్రి 10గంటలకు భజనలు ఉంటాయి.కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డిలు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

కీసరగుట్టలో ఆదిజాంబవ అరుంధతి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం నేతలు, ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో..

పోచారం:పోచారంలోని శ్రీస్ఫటికలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రికి సిద్ధమైంది. బుధవారం తెల్లవారుజామున సుప్రభాతం,మంగళధ్వని,రుద్రాభిషేకం,పల్లకీసేవ,సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 1:30 నిమిషాలకు శివపార్వతుల కల్యాణం నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ పూజారులు ప్రశాంత్ శర్మ,ఫణీంద్ర శర్మలు ఏర్పాట్లు చేశారు.

విద్యతో పాటు విలువలు నేర్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్, ఫిబ్రవరి 25: విద్యతోపాటు విద్యార్థులకు విలువలు నేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ అజామోహినుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు బాపురెడ్డి, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి


కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, ఫిబ్రవరి 25: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు .నాచారం ఓల్డ్ విలేజ్‌లో మిగిలిన సిమెంటు రోడ్లు పనులను త్వరగా పూర్తి చేయాలని నాచారం ఓల్డ్ విలేజ్‌వాసులు మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి , లాలయ్య , కృష్ణ గౌడ్ , భరత్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ ,విట్టల్ యాదవ్, లడ్డు , శివరాం, హరి ప్రసాద్ , ఈశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 28లోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో మార్చి 4వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు.పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటాం

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ వసంత

జవహర్‌నగర్, ఫిబ్రవరి 25: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని, అత్యవసరమైతే ట్యాంకర్‌ల సాయంతో నీటిని అందిస్తామని కమిషనర్ ఎన్ వసంత అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల కోసమై హెచ్‌ఎండబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులతో కమిషనర్ వసంత మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ నీటిని వృథా చేయవద్దని, వాటర్ పైపుల లీకేలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. క్రమం తప్పకుండా నీటిని అందజేయాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మాధవచారి, హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కౌశిక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల్ అభివృద్ధికి సంఘటిత పోరాటం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25: గురుకుల్ విద్యాలయ అభివృద్ధికి సంఘటి పోరాటం చేస్తేనే సాధ్యమవుతుందని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్, గురుకుల విద్యాలయ పూర్వ విద్యార్థి అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. సేవ్ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో మంగళవారం పూర్వ విద్యార్థి గాజుల వీరేందర్ యాదవ్ ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా సీఎం,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు పోస్ట్ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, మూల కుమార్ గౌడ్, సార రామాంజి, అందెల అభిలాష్ యాదవ్, లంబ శేఖర్, అహ్మద్, ప్రసన్న పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ నుంచి ఉత్తరాలను పోస్టు చేస్తున్న గురుకుల్ పూర్వ విద్యార్థి.

ఆర్‌యూబీ నిర్మాణ పనులు పరిశీలన

ఆర్‌యూబీని పరిశీలిస్తున్న కమిషనర్ నాగిరెడ్డి, నాయకులు

మేడ్చల్, ఫిబ్రవరి 25: మేడ్చల్ పట్టణంలో రైల్వేట్రాక్ వద్ద నిర్మిస్తున్న ఆర్‌యూబీని మున్సిపాలిటీ అధికారులు మంగళవారం పరిశీలించారు. కమిషనర్ నాగిరెడ్డి శివరాత్రి సందర్భంగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్న సందర్భంగా ఆర్‌యూబీ పనులను పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ విజయలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తరలించాలి

కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

మేడ్చల్, ఫిబ్రవరి 25: మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లి నుంచి డంపింగ్ యార్డును తరలించాలని స్థానికులు కమిషనర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. అత్వెల్లిలోని పాత గ్రామ పంచాయతీ పరిధిలోని 2, 3 వార్డుల్లో ఇరువైపులా డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేసి మేడ్చల్‌లోని పలు ప్రాంతాల్లో నుంచి చెత్త సేకరించి డంపింగ్‌కు తరలిస్తున్నారని తెలిపారు. ఆ యార్డుల్లో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయిందన్నారు. ఆ చెత్తను తగలబెడుతున్న కారణంగా వచ్చే పొగతో పరిసర ప్రాంతాలు విషపూరితంగా మారి, ప్రజలు శ్వాసకోశ సంబంధింత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారన్నారు.సమస్య పరిష్కారానికి డంపింగ్ యార్డులను వెంటనే అత్వెల్లి నుంచి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాకట ప్రేమ్ దాస్, ఈశ్వర్ కుర్మా, రాగం అర్జున్, జాకట బాబు రాజు , గౌలికర్ మహేశ్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యటన

మల్లాపూర్: మల్లాపూర్‌ఓల్డ్ విలేజిలో నోమా ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న రోడ్డుకు పక్కనున్న ఇంటర్నల్ రోడ్డు మధ్యలో నిర్మించిన బాత్రూంను తొలగించాలని స్థానికుల విన్నపం మేరకు మంగళవారం జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. రోడ్డు మధ్యలో ఉన్న బాత్రూంను, ఇతర కట్టడాలను అధికారులు పరిశీలించారు. వాటి కొలతలు తీసుకున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న బాత్రూంను తొలగించాలని ఈ సందర్భంగా స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. కార్యక్ర మం లోటీపీఎస్ రాజేందర్ గౌడ్, న్యాక్‌ఇంజినీర్లుయోగి, అశ్వినిచైన్‌మన్‌బాలరాజు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో ఉన్న బాత్రూంను పరిశీలిస్తున్న టౌన్ ప్లానింగ్‌అధికారులు

ఈడబ్ల్యూఎస్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి25: ఘట్‌కేసర్ పట్టణంలోని ఈడబ్ల్యూఎస్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజా భవన్ ఇన్‌చార్జి జీ.చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 132లోని 18.13 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 1975 లో 469 కుటుంబాలకు ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇండ్లు నిర్మించి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ గృహాలకు ఇచ్చిన రుణాలకు చెల్లించినామని, మరి కొంత మంది ప్రజలు ఓటీఎస్ కింద చెల్లించారని పేర్కొన్నారు.వీరిలో 10శాతం మందికి మాత్రమే పట్టా, క్లియరెన్స్ ఇవ్వగా 90 శాతం మందికి ఇవ్వలేదని. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులందరికీ రుణాలను మాఫీ చేసినందున ఈడబ్ల్యూఎస్ కాలనీవాసులకు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఎన్‌ఓసీలు పట్టా సర్టిఫికెట్లు తిరిగి ఇప్పించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా పేరు మార్పిడి చేయించాలని, పట్టాలు ఇచ్చి 40 సంవత్సరాలు అయినందున లబ్ధిదారులందరికీ ప్రభుత్వమే సేల్ డీడీ చేయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవ పట్నం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శశిధరన్, నాయకులు ముత్యాలు యాదవ్, బర్ల దేవేందర్‌ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

ప్రజాభవన్ ఇన్‌చార్జి చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఈడబ్ల్యూఎస్ కాలనీవాసులు.

క్రీడల్లో విజేతల వివరాలు వెల్లడి

కీసర, ఫిబ్రవరి25: కీసరగుట్టలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతల వివరాలను క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య వెల్లడించారు. బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సెయింట్ జోసఫ్ స్కూల్ రాంపల్లి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ అన్నోజిగూడ, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సెరినిటి పాఠశాల కీసర, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ యాద్గార్‌పల్లి, ఖో-ఖో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూకుంట, ద్వితీయ బహుమతి విజ్ఞానభారతి తూకుంట, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీడిమెట్ల, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూకుంట, వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి విజేత స్కూల్ తుర్కపల్లి, ద్వితీయ బహుమతి టీఎస్ఆర్ కీసరగుట్ట, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి విజేత స్కూల్ తుర్కపల్లి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుర్కపల్లి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈనెల 28వ తేదీన యూత్‌వారికి కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడల పోటీలను నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య తెలిపారు. ఎంట్రీ ఫీజు ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు చెల్లించాలన్నారు. యూత్ టీంలకు సంబంధించి డ్రా అదే రోజు ఉదయం 10.30గంటలకు కీసరగుట్టలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తీస్తామన్నారు.ఇంకా వివరాలకు 9441812050 సెల్‌నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 25: జిల్లా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం నూతన అధ్యక్షురాలుగా మొద్దు రేణుక, ఉపాధ్యక్షురాలు తెగుళ్ల ఇందిర, మణెమ్మ, ప్రధాన కార్యదర్శి మారాటి భవాని, కార్యదర్శి ముద్దు లలిత, కోశాధికారి టి. మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు డి. సుదర్శన్ బాబు ప్రకటనలో తెలిపారు. అనంతరం వారిని శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

విజయానికి కృషి, పట్టుదల, క్రమశిక్షణే మెట్లు

విద్యార్థులతో మాట్లాడుతున్న లెక్టర్ గౌతమ్ పోట్రు

శామీర్‌పేట, ఫిబ్రవరి 25 : కృషి, పట్టుదల, క్రమశిక్షణే విజయానికి మెట్లు అని జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. మంగళ వారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి లో ఉన్న కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, కుత్బుల్లాపూర్, నాంపల్లిలకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల(బాలుర) పాఠశాల, జూనియన్ కళాశాలలను మంగళవారం రాత్రికలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణను ఆయుధాలుగా మలుచుకుంటే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. భవిష్యత్తులో ఏమి చదువుతారు, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. భోజనశాలలో టేబుళ్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు సూచించారు. తరగతి గదుల్లో పనిచేయని ఫ్యాన్లను వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు యాదిరెడ్డి , ఎంపీడీవో మమతా బాయి, డీసీవో రాజేశ్,ఆర్‌సీవో వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శీలా తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 25: అత్యాశతోనే మారుతి భారత్ ఏజెన్సీ నిర్వాహకులు రీఫిల్లింగ్ చేస్తున్నారని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గృహ అవసర వినియోగ సిలిండర్ల నుంచి కమర్షియల్ సిలిండర్లలోకి గ్యాస్ రీఫిల్ చేస్తుండగా ప్రమాదం జరిగిన పోతాయిపల్లి ఘటనపై పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించాలన్నారు. మంగళవారం ఆయన సిలిండర్ పేలిన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యజమాని అక్రమార్జనే లక్ష్యంగా బీహార్, రాజస్థాన్ నుంచి కార్మికులను తెప్పించి వారికి జీతాలు ఇవ్వకుండా అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ రీఫిల్లింగ్‌పై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తే తాము పౌరసరఫరాల శాఖ కార్యాలయం, కార్మిక శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయనవెంట యూనియన్ సలహాదారులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కెవి గౌడ్, యూనియన్ నాయకులు వేణు, లాలు, కుమార్, కనకయ్య, శరత్ తదితరులు ఉన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

కార్పొరేటర్ ప్రభుదాసుతో కలిసి సీసీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఫిబ్రవరి 25: ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన మంగళవారం మీరేపేట్ డివిజన్లోని ఇంద్రానగర్ కాలనీలో రూ.46 లక్షలతో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏ ఈ లింగారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ చారి, నాయకులు వంజరి ప్రవీణ్ కలిపే, , నవీన్ ముదిరాజ్, , హరినాథ్‌రెడ్డి, భూపాల్ గౌడ్, రమేశ్, శశిరాజ్, మహేశ్, గణేశ్, రామకృష్ణ, మీసార్ అహ్మద్ గౌరీ, దండెం నరేందర్‌పాల్గొన్నారు

మహిళలు ఆర్థికంగా రాణించాలి

2కే వాక్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25: మహిళలు ఆర్థికంగా రాణించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. 2025 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో భాగంగా ప్రజ ల్లో, ముఖ్యంగా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచేందుకు ఆర్‌బీఐ సూచనలు మేరకు మంగళవారం కలెక్టరేట్ 2కే వాక్‌ను నిర్వహించారు. 2కే వాక్‌ను జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి థీమ్ "మహిళా శ్రేయస్సు" అని ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపు,నష్ట తగ్గింపుపై దృష్టి సారించాలనేది ముఖ్యఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్డిఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my client **Smt. Prerna Harish Rohra, W/o. Late Sri Harish S Rohra (Mobile No. 9247777420),** R/o. H.No. 10-1-439, Plot No. 9, Lepakshi Colony, West Marredpally, Secunderabad, Telangana State-500 026, entered into an Agreement of Sale for purchase of all that Open Plot of Northern Part of Plot No. 81 in Survey No. 901, admeasuring 250.0 Sq.Yds. or 209.0 Sq.Mts. covered in Sector-I, Imperial Gardens, situated at Ravalkole Village and Gram Panchayat Medchal Mandal, Medchal-Malkajgiri District (Erstwhile Ranga Reddy District), Telangana State and bounded by North: Plot No. 80, South: Southern Part of Plot No. 81, East: 30'0" Road, West: Plot No. 96 from the absolute owner and possessor **Smt. Maldodi Padmaja Rajashekar, W/o. M.S. Rajashekar,** R/o. H.No. 1-2-288/48, SBH Colony, Gagan Mahal, New Domalguda, Hyderabad presently residing at Plot No. 5, Sai Ansh Arcade, Trimulgherry, Secunderabad, Telangana State-500 015, who is absolute owner by virtue of Registered Sale deed, vide Doct.No. 20557/2006 of Bk-I, Dt: 28-09-2006, O/o. SRO, Medchal and My client has paid substantial amount as advance sale consideration to the above said person.

If any person(s) having any right, title, interest or objections or whatsoever to the above said sale transaction may contact the undersigned with all relevant original documents within THREE days from the date of Publication of this notice, otherwise the transaction will be completed and objections will not be entertained thereafter.

M/s. G.MARUTHI RAO, Advocate
Office at H.No. 04-11-003, Plot No. 77,
Syndicate Bank Colony,
West Marredpally, Secunderabad-26
(Mobile No. 9700022159)
Dt: 26-02-2025